RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్ : 16 ఆదివారం సంపుటి : 28 సంచిక : 145



## ఏఎంసి వైస్ చైర్మన్ మురళి రాజీనామా

2లో

# ఎవరు పని చేశారో ఎవరు మాయ చేశారో తెలుసు..!

- ఎన్నికల్లో సహకరించిన వారందరికీ అండగా ఉంటా
- కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కందుల



2లో

## ఆలయ అభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తా

- స్వామి వారి దయతోనే ఎమ్మెల్యే పదవి వచ్చింది
- రంగస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



అగ్ని న్యూస్, గిద్దలూరు:నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయ అభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తానని,దేవస్థానం అభివృద్ధికి ప్రణాళికలను పరిశీలించి,పనులు ప్రారంభించేందుకు త్వరలోనే చర్యలు చేపడుతానని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి వెల్లడించారు.ఆలయంలో చేపట్టే ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఆలయ సిబ్బందికి సూచించారు.స్వామి వారి దయతోనే ఎమ్మెల్యే పదవి వచ్చిందని, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు త్వరలో సమీక్ష నిర్వహిస్తానని చెప్పారు. మండలంలోని జె. పి.చెరువు గ్రామ సమీపాన నల్లమల్ల అడవుల్లో వెలసిన నెమలిగుండ్ల రంగనాయకస్వామి వారిని శనివారం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దర్శించుకున్నారు.ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం అశోక్ రెడ్డి అర్చకుల నుంచి వేద ఆశీర్వచనం అందుకున్నారు. ఈవో రమేష్ ఆధ్వర్యంలో అర్చకులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- డిప్యూటీ సీఎం పవన్



అగ్ని న్యూస్, అమరావతి : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీరు అందించడంపై దృష్టిపెడతానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. తాను నిర్వర్తించబోయే శాఖలు తన మనసుకు, జనసేన సిద్ధాంతాలకు దగ్గరగా ఉన్నాయన్నారు.'ప్రజలకు మేలైన సేవలు అందించే భాగ్యం నాకు కలిగింది. ఎర్రచందనం, అటవీ సంపద అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతాం అని అన్నారు.అడవుల వినాశనానికి పాల్పడితే ఎంతటి వారైనా జైలుకు వెళ్లాల్సిందే. సామాజిక వనాలు పెంచాల్సిన అవశ్యకత ఉంది' అని అన్నారు.

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ నిర్వహించుకోవాలి

- సీఐ ఆవుల వెంకటేశ్వర్లు



2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth

16 ఆదివారం , జూన్ 2024

## ఏఎంసి వైస్ చైర్మన్ మురళి రాజీనామా

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ పానుగంటి మురళి శనివారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన రాజీనామా పత్రాన్ని ఏఎంసీ సెక్రెటరీ కోటేశ్వరరావుకు అందజేశారు.రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో నామినేట్ పోస్టులవ్యవహారంలో కొత్త ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నందున ముందుగానే పానుగంటి మురళి ఏఎంసీ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేసినట్లు ఆయన అనుచరులు తెలిపారు. కాగా చైర్మన్ గా షంషీర్ ఆలీబేగ్  ఇప్పటికే రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

## ఎవరు పని చేశారో ఎవరు మాయ చేశారో తెలుసు..!

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తన విజయం కోసం సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, వారికి అండగా ఉంటానని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఎవరు కష్టపడి పని చేశారు? ఎవరు మాయలు చేశారో అంతా తెలుసు అంటూ నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. నిజాయితీగా పనిచేసిన వారికి తన అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారు. శనివారం సాయంత్రం పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల, నాయకుల సమావేశంలో కందుల మాట్లాడారు. ఎన్నికల్లో చాలామంది కార్యకర్తలు తీవ్రంగా కష్టపడి పని చేశారని, ప్రచారంలో అలుపెరగని కృషి చేశారని అభినందించారు. గత ఎన్నికల్లో కూడా ఇలానే పని చేసి ఉంటే గెలిచేవారమని గుర్తు చేసుకున్నారు. పార్టీ కోసం, తన విజయం కోసం చెమటోడ్చిన ప్రతి కార్యకర్తను గుర్తుంచు కుంటామని, గుండెల్లో పెట్టుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం మనది మన కార్యకర్తలను, నాయకులను అందర్నీ ఆదుకుంటా అంటూ హామీ ఇచ్చారు. ఎవరు ఎలాంటి వారు, ఎవరు ఏం చేశారని చాడీలు చెప్పవద్దు, నాకు అన్నీ తెలుసు అంటూ కార్యకర్తలకు సలహాలు ఇచ్చారు. అనంతరం మాట్లాడిన క్లస్టర్ పోల్ మేనేజ్మెంట్ ఇన్చార్జి కందుల రామిరెడ్డి పార్టీ విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని హామీ ఇచ్చారు. మార్కాపురంకేంద్రంగా జిల్లా ఏర్పాటుకు కట్టుబడి ఉన్నామని, జిల్లా సాధించడమే తమ ధ్యేయమని అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ఒప్పిస్తామని జిల్లా రప్పిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ఎన్నికల్లో అనేక సవాళ్లు ఎదుర్కొని ఆర్యవైశ్యులు కందుల నారాయణ రెడ్డి కి అండగా ఉన్నారని, వారికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు తాళ్ళపల్లి సత్యనారాయణ,డాక్టర్ మౌలాలి, జవ్వాజి రామాంజులరెడ్డి, చిన్నపరెడ్డి, కొప్పుల శ్రీనివాసులు, నాలి కొండయ్య యాదవ్, కనిగిరి బాల వెంకటరమణ,మట్టం వెంకటేశ్వర్లు, కాకర్ల శ్రీను,కంచర్ల కాశయ్య, గఫార్, పఠాన్ ఇబ్రహీం,పిన్నిక శివ, నాలి బాలయ్య, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తా

మొదటి పేజి తరువాయి

రెండవ సారి ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా ఆలయానికి వచ్చిన అశోక్ రెడ్డికి జె.పి.చెరువు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనం స్వాగతం పలికారు. గిద్దలూరుటీడీపీ నాయకులు, కౌన్సిలర్ బోనబోయిన చంద్రశేఖర్ యాదవ్, ఉలాపు బాల చెన్నయ్య, దుత్తా బాల ఈశ్వరయ్యల ఆధ్వర్యంలో గిద్దలూరు నుంచి టీడీపీ శ్రేణులు పాదయాత్రగా వచ్చి మొక్కు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే వెంట రాచర్ల మండల పార్టీ అధ్యక్షులు కటికె యోగానంద్,ఎంపిటిసి జెట్టి వెంకటేశ్వర్లు,సిద్ధం నరసింహులు,కన్నసాని గోపాల్, బొల్లవరం ఆదినారాయణ, తురిమెల్ల రవి కుమార్ మౌలాలి యాదవ్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ నిర్వహించుకోవాలి

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం: ఈనెల 17న జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ స్థాయి అధికారులతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జంగకుండా పండుగను ప్రశాంతమైన వాతావరణంలో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయనతోపాటు ఈ సమావేశంలో పట్టణ ఎస్ఐ అబ్దుల్ రెహమాన్, ఆర్ఐ .శ్రీనివాసులు, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. సిఐ ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గోవధ నిషేధ చట్టం ప్రకారం గోవులను వధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టాలను గౌరవిస్తూ ప్రజలు ప్రభుత్వం కు సహకరించాలని ఆయన కోరారు.

## వికలాంగుల దేవుడు చంద్రబాబు నాయుడు

### - వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు రాజయ్య



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన దేవుడు చంద్రబాబు నాయుడని ప్రకాశంజిల్లా వికలాంగుల హక్కుల పోరాటసమితి అధ్యక్షులు గుమ్మా రాజయ్య అన్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని వికలాంగుల కార్యాలయం ఆవరణ లో జరిగిన  ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి అభినందన  కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పుట్టక లోపం తో  అయిన వాళ్ళతో పాటు సమాజం తో వెలివేయబడ్డా వికలాంగులకు 6000 పెన్షన్ పెంపుచేసి బతుకు భరోసా కల్పించిన గొప్ప వ్యక్తి చంద్రబాబు నాయుడని  కొనియాడారు.ఇక జీవితాంతం వికలాంగులు  చంద్రబాబు నాయుడి రుణం తీర్చుకునేందుకు పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల పోరాట సమితి సభ్యులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక ప్రెస్ క్లబ్ లో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శాంతిరాం కంటి ఆసుపత్రి కర్నూలు వారిచే నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షుబ్లి ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఫరూక్ షుబ్లీ మాట్లాడుతూ కంటి చూపు లేని వారికి కంటి చూపు తెప్పించే విధంగా ఈ శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో నెలకొని ఉన్న చీకట్లో తొలగిపోయి ప్రకాశవంతమైన చంద్రుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రూపంలో ఆంధ్ర రాష్ట్రానికి వెలుతురు నింపుతుందని ఆయన పాలన నందు రాష్ట్రం సుభిక్షంగా సస్యశ్యామలంగా సర్వతోముఖ అభివృద్ధి వైపు పయనిస్తుందని ఫారూఖ్ షుబ్లి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా దాదాపు 100 మందికి శాంతిరాం హాస్పిటల్ వారు కంటి ఆపరేషన్ కి తీసుకుని వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ మైనార్టీ హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మొగల్ జాబిర్ హుస్సేన్ బేగ్, కమిటీ సభ్యులు తాజ్, మహబూబ్ బాషా, షాకిర్ ,నాసర్, వలి, జిలాని, సత్తార్, కబీర్, షకీల్, తౌఫిక్, రఫీ, మహమ్మద్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## 100 శాతం నేను బడికి పోతా కార్యక్రమం - యం ఈ ఓ




అగ్ని న్యూస్, యర్రగొండపాలెం:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు నేను బడికి పోతా కార్యక్రమాన్ని నిర్వహించాలని సమగ్ర శిక్షా ఆదేశాలు జారీ చేసింది అని యం ఈ ఓ ఆంజనేయులు తెలిపారు.అందులో భాగంగా శనివారం యం పి యు పి ఉర్దూ వై పాలెంలో వేసవి సెలవుల్లో గుర్తించబడిన ముగ్గురు ప్రత్యేక అవసరాలు గల (దివ్యాంగు)పిల్లలను చేర్చినట్లు ఆయన తెలిపారు.జులై 12 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మార్గదర్శకాలు విడుదల చేయడం జరిగింది.6-14 ఏళ్ల లోపు ఉన్న పిల్లలందరూ బడుల్లో ఉండేలా చూడాలని, వంద శాతం ప్రవేశాలు ఉండాలని హెచ్ ఎం లకు సూచించారు. బడి మానేసిన పిల్లల్ని మళ్లీ పాఠశా లల్లో చేర్పించాలని పేర్కొన్నారు. ఇందుకు జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేసినట్లు, ఇంటింటికీ ప్రచారం చేయాలని చెప్పింది. ఈ నెల 18 వరకు ప్రత్యేక ప్రణాళికను విడుదల చేసింది. బడి ఉత్సవం, బాలికా ఉత్సవం, విద్యా సదస్సు లాంటివి నిర్వహించాలని సూచించింది.



## విద్యార్థులు మొక్కలు నాటడమే కాదు సంరక్షించాలి

అగ్ని న్యూస్, గిద్దలూరు: ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా దేవనగరం గ్రామంలోని మండల ఎలిమెంటరీ స్కూల్లో ప్రధానోపాద్యాయులు ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీహరి మాట్లాడుతూ ఇతర దేశాలలో ఒక మనిషికి 102 చెట్లు వరకు ఉండేవి మనదేశంలో మనిషికి 28 చెట్లు మాత్రమే ఉన్నాయి. ఎండాకాలం వచ్చినప్పుడు ఎండలు మండిపోతున్నాయి అనుకోవటము మళ్లీ వర్షాలు వచ్చాక మర్చిపోవడము మనకు మామూలే అని తెలిపారు.మొక్కలు కొన్నింటిని వాస్తు అనుకుని అభివృద్ధి పేరుతో మరికొన్ని కలప కోసం ఇలా చెట్లు నరికేస్తున్నారని,వృక్షాలు లేకపోతే శూన్యమే నని మీరు కట్టిన సిమెంట్ బిల్డింగులు ఏసీలు ఏమీ ఆక్సిజన్ అందివ్వవవని ఇప్పటికైనా విద్యార్థులారా మేల్కొండి. ఈ వర్షాకాలంలో ఎక్కువ మొక్కలు నాటండి స్థలం లేని వారు రోడ్డు ప్రక్కన పెరట్లో ఖాళీ స్థలములో అయిన మొక్కలు వేయండి ప్రతి ఉషోదయం ఆకుపచ్చని పరదా మిమ్మల్ని కాసేపు సేద తీరుస్తుందని తెలిపారు. సంపద కూడా మొక్కలేనని ఈ సంవత్సరం ఎండలు చూశారు కదా పిల్లలు అమ్మ నాన్నకు తెలియజేస్తూ అందరూ మొక్కలు నాటుతారని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్, ఉపాధ్యాయురాలు యం ఎల్ హెచ్ పి గీత, హెల్త్ అసిస్టెంట్ శ్రీహరి,విద్యార్థులు పాల్గొన్నారు.


# మట్టి నమూనా తీసే విధానంపై అవగాహన

**- ఉద్యాన శాఖ అధికారిని విష్ణు ప్రియ**



అగ్ని న్యూస్,గిద్దలూరు: నియోజకవర్గ పరిధి లో మట్టి నమూనా తీసే విధానం, దాని ప్రాముఖ్యతను డిజిటల్ గ్రీన్ ఈమిర్చ సంస్థ వారి ఆధ్వర్యంలో ఉద్యాన శాఖ అధికారిని పి.విష్ణు ప్రియ రైతు భరోసా సిబ్బందికి రైతులకు తెలియజేశారు. శనివారం రైతులకు మట్టి పరీక్ష పై అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని బురుజుపల్లి, కృష్ణం శెట్టి పల్లె రైతు భరోసా కేంద్రాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి విష్ణుప్రియ మాట్లాడుతూ మట్టి పరీక్షల ఆధారంగా వచ్చిన ఫలితాల అనుగుణంగా వ్యవసాయాన్ని చేపట్టాలని తగిన విధంగా రసాయన ఎరువుల యాజమాన్యాన్ని చేపట్టాలని సూచించారు. తద్వారా రైతులు పెట్టిన పెట్టుబడితో పాటు అధిక దిగుబడులకు పెట్టిన పెట్టుబడి తో పాటు ఆదాయాలను పొందవచ్చని సూచించారు. డిజిటల్ గ్రీన్ వారి సహాయంతో మిరప పండించే రైతులకు పంటకు సంబంధించిన సలహాలు సూచనలను మొబైల్ ఫోన్లో ద్వారా అందిస్తామని, పంట కోత అనంతరం నాణ్యత పరీక్షలు మార్కెటింగ్ లో కూడా సహాయం అందిస్తామని సూచించారు.ఈ కార్యక్రమంలో డిజిటల్ గ్రీన్ ప్రతినిధి చంద్రశేఖర్, రైతు భరోసా కేంద్ర సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అలంకరణ లో శ్రీ అంకాళమ్మ తల్లి



అగ్ని న్యూస్, పొదిలి: మండలం లోని కంభాలపాడు గ్రామం లోని శ్రీ అంకాలమ్మ దేవస్థానం లో నేడు దశ పాపహర దశమి సందర్భాన్ని పురస్కరించుకొని ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అమ్మవారు శ్రీ కంచి కామాక్షి అమ్మవారి అలంకరణలో ప్రత్యేక దర్శనం ఉంటుంది అని అన్నారు.దశ పాపహర దశమి రోజున అమ్మ వారిని దర్శనం చేసుకున్న భక్తులకు కోరుకున్న కోరికలకు రెండింతలు వరాలు ఇస్తుందని పురాణాలు తెలుపుచున్నాయని భక్తుల విశ్వాసం. ఇలాంటి ప్రత్యేకత సంతరించుకున్న రోజున “శ్రీ కంచి కామాక్షి” అలంకరణలో ఉన్న అమ్మ వారిని భక్తులు అత్యధికముగా పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదములు, స్వీకరించి,అమ్మ వారి కృపాకటాక్షములు పొందగలరు.ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద భోజన కార్యక్రమం ఏర్పాటు చేయబడినది.ఉభయదారులు, అన్న ప్రసాద వితరణ బిట్స్ కాలేజీ లెక్చరర్ మున్నంగి ప్రణీత వ్యవహరిస్తారని నిర్వాహకులు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలి

- 22 న జరిగే ఏరువాక కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
- ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి హనుమారెడ్డి



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి హనుమారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయం లో రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం రైతుసంఘం నియోజకవర్గ అధ్యక్షులు మన్నే సాంబశివరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హనుమారెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి నత్తనడక నడుస్తున్న పూల సుబ్బయ్య వెలుగొండప్రాజెక్టును వెంటనే పూర్తిచేసి రాబోయే బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి ప్రజలకుతాగు, సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యను పరిష్కరించాలని, ఆర్ఆర్ ప్యాకేజీ ప్రాజెక్టు నిర్వాసితులను ఇచ్చి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు దేవండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వలన రైతాంగము తీవ్ర నష్టాలకు గురయ్యారని అప్పులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ టిసిహెచ్ చెన్నయ్య ప్రాంతంలో ఉన్నటువంటి రైతాంగానికి విత్తనాలు, ఎరువులు పురుగుమందులు సబ్సిడీతో రైతాంగాన్ని అందించాలని, డీజీలు, పెట్రోల్ , ట్రాక్టర్ల సబ్సిడీతో రైతులు అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, శివయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## పురపాలక శాఖ మంత్రిని కలిసిన మున్సిపల్ కమిషనర్

అగ్ని న్యూస్,గిద్దలూరు: పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి  పొంగూరు నారాయణ ను గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వి.శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆయన మంత్రి నారాయణ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# రైతులకు గుడ్ న్యూస్

- పి యం కిసాన్ నిధుల విడుదల తేదీ ఖరారు



అగ్ని న్యూస్, న్యూఢిల్లీ:  రైతులకు పంట పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రూ.6వేలు ఇస్తున్న విషయం తెలిసిందే. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాగానే వెంటనే పీఎం కిసాన్ డబ్బులు పడతాయని తెలిపారు.ఈ మేరకు పీఎం కిసాన్ 17వ విడత డబ్బులు ఎప్పుడు ఖాతాల్లో పడతాయా అని రైతులు ఎదురు చూస్తున్నారు. వారికి కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ నెల 18వ తేదీన రూ.2వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ అవుతాయని అధికారులు వెల్లడించారు.కాగా.. ఉత్తర్ ప్రదేశ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 18న పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా ఈ నిధులను మోదీ విడుదల చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ విషయాలను వెల్లడించారు. రైతులకు పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో కేంద్రం పీఎం కిసాన్ పథకం తీసుకొచ్చిందని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ చెప్పారు. మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఆయన చెప్పారు. పదేళ్లలో వ్యవసాయ రంగం బలోపేతానికి మోదీ అనేక నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. ఇక ఇప్పుడు కూడా ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలి సంతకం పీఎం కిసాన్ నిధులపైనే పెట్టడం ఇందుకు నిదర్శనం అని శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. కాగా.. ఈ పథకం ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు రూ.3.04 లక్షల కోట్లను అర్హులైన వారికి అందించామని ఆయన వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ పీఎం కిసాన్ పథకాన్ని 2018 నుంచి ఈ పథకం అమలుచేస్తున్నారు. దీనికింద అర్హులైన రైతులకు మూడు విడతల్లో రూ.2వేలు చొప్పున ఏటా రూ.6 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తున్నారు. ఈ పథకంతో 9.3 కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు.

## కాలినడకన తిరుమలకు సాయి ధరమ్ తేజ్

- మామ గెలుపు తో మొక్కు తీర్చుకున్నారు



అగ్ని న్యూస్, తిరుపతి:పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో గెలిస్తే కాలినడకన శ్రీవారిని దర్శించుకుంటానని హీరో సాయి ధరమ్ తేజ్ మొక్కుకున్నారట. కోరిక తీరడంతో ఆయన మొక్కులు చెల్లించేందుకు వచ్చినట్లు తెలుస్తోంది.అలిపిరి మెట్ల మార్గంలో కొండపైకి చేరుకోగా వీఐపీ బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకోనున్నారు.తన మామయ్య గెలుపుతో ఆయన ఎంతో సంతోషం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే  only soft copy

# అమ్మాయిలను వేదిస్తే జైలుకే - హెూం మంత్రి



అగ్ని న్యూస్,అమరావతి: తప్పు చేసినవారిని, తప్పు చేయాలని అనుకున్నవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టమని హెూం మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. హెూం మంత్రిత్వ శాఖ కేటాయించిన తర్వాత ఆమె మీడియాతోమాట్లాడారు. 'చంద్రబాబు నాయుడు హయాంలోఆడపిల్ల వైపు తప్పుగా కన్నెత్తి చూడటానికి కూడాభయపడాలి. ఆ రకంగానే హెూం డిపార్ట్మెంట్పనిచేస్తుంది. గత ప్రభుత్వంలో అమ్మాయిల మీద అఘాయిత్యాలు, హత్యలు ఎన్నో జరిగాయి' అని ఆమె తెలిపారు. అనంతరం ఆమె కుమార్తె, కుమారుడు తో కలిసి మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిశారు.

# ప్రభుత్వ కార్యాలయాలలో ఆ ఇద్దరి ఫోటోలు



అగ్ని న్యూస్,అమరావతి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను అన్ని ప్రభుత్వ శాఖ కార్యాలయాల్లో పెట్టాలి అని సిఎం కార్యాలయ వర్గాలు స్పష్టం చేశాయి.ప్రభుత్వం కార్యక్రమాల్లో ఇరువురి ఫోటోలు అధికారులు వినియోగించాలి అని తక్షణమే ఐ అండ్ పి ఆర్ అధికారులు త్వరిత గతిన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు అధికారులకు సూచించారు.





V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ




08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL

... Enter to Learn – Leave to Serve ...

# ANDHRA KESARI VIDYA KENDRAM

# AKVK

## Junior, Degree & P.G. College

PRIVATE COLLEGE




Anjaiah Road, Ongole,
Prakasam Dist. A.P. 523 002
Cell : 833104 1187
833104 1188

ADMISSIONS OPEN 2024-2025

| INTERMEDIATE | | DEGREE COURSES | | PG COURSES |
|---|---|---|---|---|
| M.P.C | C.E.C | B.Sc | B.C.A | M.Sc |
| Bi.P.C | H.E.C | B.Com | B.A | M.Com |
| M.E.C | M.L.T | | | |



Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)